# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 08 జులై, 2025 | పేజీలు :08


## ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 151 దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించి, వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 48, హౌసింగ్ కు 36, డీఆర్డిఓకు 23, డీపీఓకు 10, జిల్లా విద్యాధికారికి 8, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 5, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారికి మూడు చొప్పున, ఎస్డీసీకి 2, ఎస్పీ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఈ ఈ ఇరిగేషన్, ఎండి సెస్, ఎల్ డి ఎం, ఈఈపిఆర్, ఈఓ ఎస్ఆర్ఆర్ టెంపుల్ వేములవాడ, జిల్లా పౌరసరఫరాల అధికారి, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా వైద్యాధికారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్, ఈ డీ ఎం కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# 9న భారీ ర్యాలీలు




### సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి పిలుపు..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్.విలాస్ కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం రోజు సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఏఐటీయూసీ అనుబంధ సంఘాలన్నీ ఈ సమ్మెలో చురుకుగా పాల్గొనాలని కోరారు.అన్ని మండల కేంద్రాల్లోని ఏఐటీయూసీ సంఘాలు ఇతర కేంద్ర కార్మిక సంఘాలతో కలిసి ఈ సమ్మెను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్లను రద్దు చేయాలని,కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని కామ్రేడ్ విలాస్ డిమాండ్ చేశారు.అంగన్వాడీ,మధ్యాహ్న భోజనం,ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని,ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని ఆయన కోరారు.ఉపాధి హామీ పథకం కార్మికులకు 200 రోజులు పనిప కల్పించి,రోజు కూలి రూ.600 చెల్లించాలని,సివిల్ సప్లై కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులు,పెయింటర్స్,పీఓపి కార్మికులకు రూ.5000 ఇవ్వాలని,కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఉండాలని ఆయన నొక్కి చెప్పారు.ఈ డిమాండ్ల సాధనకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని,నిర్మల్ గాంధీ పార్క్ నుండి ఉదయం 11 గంటలకు భారీ ర్యాలీ ఉంటుందని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి,ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షుడు భూక్య రమేష్,సివిల్ సప్లై కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాథోడ్ కుండలిక్,జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ భీమేష్,కామ్రేడ్ పిల్లి రమేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సంస్కృతి సంప్రదాయాలకు
## ప్రతిరూపం బోనాల వేడుక




**ప్రజాపక్షం/రామడుగు:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని, ఈ పండుగకు చాలా విశిష్టత ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించిన అల్ఫోర్స్ బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ నవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సంధర్బంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదన్నారు. తెలంగాణలో ఎన్నో తరాల నుంచి అవలంభిస్తున్న ఈ సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం శుభ పరిణామమన్నారు. బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మతాలకతీతంగా బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని , అదే సంప్రదాయాన్ని నేటితరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకత అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ దుస్తులో విద్యార్థులు బోనాలను ఎత్తుకుని పండుగ వాతావరణం సృష్టించారు. పోతురాజుల వేషధారణలో చిన్నారుల విన్యాసాలు అబ్బురపరిచాయి.

### కాలభైరవ స్వామిని దర్శించుకున్న
## మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రంగదామినిపల్లి గ్రామంలో గల రంగనాయక స్వామి ,అనుబంధ గ్రామమైన కోస్న పల్లి లో ఉన్న కాల భైరవ స్వామి ఆలయాలను శుక్రవారం ఎస్సీ ,ఎస్టి ,మైనార్టీ , వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దర్శించుకున్నారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు మంత్రి లక్ష్మ ణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .మంత్రి అడ్లూరి కి ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.అనంతరం కాలభైరవ స్వామి ఆలయ ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు .తదుపరి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,ఎంపీడీవో రామ్ రెడ్డి ,కాస గంగాధర్,అనిల్ ,శంకరయ్య ,గంగన్న సత్యనారాయణ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఫిట్‌నెస్ లేని విద్యాసంస్థల బస్సులు సీజ్ చేయాలి

**ప్రజాపక్షం/హాజీపూర్ :** ఫిట్‌నెస్ లేని విద్యాసంస్థల బస్సులను వెంటనే సీజ్ చేయాలని మంచిర్యాల జిల్లా రోడ్డు రవాణా అధికారికి యుఎస్ఎఫ్ఐ నేతలు వినతిపత్రం అందజేశారు. సోమవారం యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఆధ్వర్యంలో జిల్లా ఆర్‌టిఒ సంతోష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలు ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నాయని ఆరోపించారు. టాటా ఎసిల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను తరలించడం, బస్సు ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని, ఫుల్ ఫిట్‌నెస్ కలిగిన బస్సులకే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనుభవం ఉన్న, 50 ఏళ్లలోపు డ్రైవర్లను మాత్రమే నియమించాలని, ప్రతి బస్సులో అత్యవసర ద్వారం, ఫైర్ అలారం, మంటల నివారణ పరికరాలు, ప్రథమ చికిత్స బాక్స్, కిటికీలకు ఇనుప గ్రిల్స్, చిన్న పిల్లలకు సహాయం చేసే హెల్పర్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాల జెసిబి సీజ్

**ప్రజాపక్షం/నేరడిగొండ :** గత కొన్ని రోజులుగా కుప్టి శివారు ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో అక్రమమొరం తవ్వకాలు చేస్తున్న జెసిబి ని సోమవారం మైనింగ్ అధికారులు సీజ్ చేశారు.ప్రభుత్వ భూములలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు జరుపుతే ఉపేక్షించేది లేదని అన్నారు.టెక్నికల్ అసిస్టెంట్ మైనింగ్ రమేష్ పవర్,మండల రెవెన్యూ గిరిధర్ నాగరావు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్య కార్యకర్తల సమావేశం

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సమావేశాన్ని తెలంగాణ మహిళ సహకార అభివృద్ధి సంస్త కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి ప్రారంభించారు. సోమవారం దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం పెర్కిట్‌లో వివిధ రంగాల్లో శిక్షణ పొందుతున్న మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర శిక్షణపొందుతున్న నర్సులకు టోపీలు, శిక్షణ పొందిన నర్సులకు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా ప్రారంభించాలి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో సెంట్రల్ లైటింగ్ పనులను త్వరితగతిన ప్రారంభించేలా చూడాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని నిజాంసాగర్ కాంగ్రెస్ నాయకులు కోరారు. జుక్కల్ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డిని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఎన్ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, పిట్లం సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డిలు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కరీంనగర్ నుండి సిరిసిల్ల మీదుగా పిట్లం వరకు నాలుగులైన్ల రహదారిని మంజూరు చేసేలా చూడాలని, సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరగా అట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి : రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి చెప్పారు. ప్రజలు చాలా మంది జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి డిఎస్ఓ కార్యాలయంలో వివరాలు ఆరా తీస్తున్నారని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు విషయంలో తమ వద్ద ఎప్పటికప్పుడు దరఖాస్తులు క్లియర చేయటం జరుగుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయం నుండి అప్రూవ్ చేయబడిన దరఖాస్తులను ఆటోమెటిక్‌గా అప్రూవ్ చేయటం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఎవ్వరూ దళారులను నమ్మవద్దని డీఎస్‌ఓ కోరారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు.

## క్యాన్సర్ పట్ల అవగాహన ఉండాలి

**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని శ్రీ బాలాజీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పట్ల సోమవారం వైద్యురాలు సాయిలీల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు సాయిలీల మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండి, జాగ్రత్తలు వహించాలని, తొమ్మిది సంవత్సరాల నుంచి 26 సంవత్సరాల గల ఆడ, మగ పిల్లలకి హెచ్‌పివి వ్యాక్సిన్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆసపత్రి సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లిలో వైద్య బృందం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో సోమవారం వైద్యాధికారుల బృందం పర్యటించింది. ఈ గ్రామంలో 14 సం.ల వయస్సు గల బాలునికి గత కొన్ని రోజుల క్రీతం డెంగ్యూ నిర్ధారణ కావడంతో అప్రమత్తమైన అధికారులు సదరు బాలుని ఇంటికి వెళ్ళి రెండు రోజుల క్రీతమే నమూనాలు సేకరించారు. దీనిలో భాగంగా మలేరియా సూపర్‌వైజర్ సుధాకర్ తన సిబ్బంది వెంకటనారాయణ, సాయిలుతో కలిసి గ్రామంలోని ఆయా కాలనీలనున తిరిగి పర్యటించి మురికి నీరు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటిని నిల్వ ఉంచుకోవడం వలన దోమల సంతతి పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతారని ప్రజలకు తెలియజేశారు. వీరి వెంట ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు లక్ష్మి , శిరీష, సావిత్రి, స్వప్న, విజయ తదితరులున్నారు.

## మంత్రి కోమటిరెడ్డికి స్వాగతం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జుక్కల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి నర్సింగ్‌రావు పల్లి చౌరస్తా వద్ద స్వాగతం పలికి మంత్రికి పుష్పగుచ్ఛం అందించారు. మంత్రితో పాటు జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతతోనే ఎదుగుదల

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ప్రతీ ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని సీఎఫ్ఎల్ కౌన్సిలర్ రామకృష్ణ అన్నారు.సోమావారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం ఎర్వచింతల్ గ్రామంలో ఎస్బి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత మామడ కేంద్రం (సీఎఫ్ఎల్) ఆధ్వర్యంలో జన సు రక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా రైతులు, మహిళలు,స్వయం సహాయక బృందాలు ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అదే విధంగా ప్రధానమంత్రి సురక్ష యోజన,ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇన్సూర్యెన్సులు కలిగి ఉండాలన్నారు.పంచాయతీ కార్యదర్శి హనుమంత్, కారోబార్ రాజు, గ్రామస్థులు బిక్కునాయక్,మల్కన్న,లస్మయ్య,దేవేందర్,సీఎఫ్ఎల్ సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రతపై దృష్టి

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** భద్రతా ప్రమాణాలు పాటిస్తు ప్రయాణికులు ఆర్‌టిసి బస్సులలో ప్రయాణం చేసినప్పుడే గమ్యస్థానానికి సుఖప్రదంగా చేరుకోగలుగుతారని నిజామాబాద్ న్యాయ సేవా సహాయకులు, రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ సిహెచ్ జీవన్‌రావు, వి. ఉమామహేశ్వర్‌రావు అన్నారు. సోమవారం నిజామాబాద్ బస్టాండ్, బోధన్ పాయింట్‌పై ప్రయాణికులకు భద్రతా పరమైన సూచనలు, సుఖప్రదమైన గమ్యస్తానం చేరుకొనుటకు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించారు.

# మంద కృష్ణ పోరాట ఫలితమే ఎస్‌సి వర్గీకరణ



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలం వాలేగాం గ్రామంలో సాహిత్య సామ్రాట్ మాదిగ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ



హించారు.ఎమ్మార్పీఎస్ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా ఎమ్మార్పీస్ సీనియర్ నాయకులు కత్తిబాబు,మాదిగ సంఘం అధ్యక్షుడు కత్తి పోచరాం,పంచాయతీ కార్యదర్శి పోతన,మాజీ ఎంపీటీసీ మాణిక్ రావు,మండల బిజెపి అధ్యక్షుడు దిగంబర్ పటేల్,వీడిసి అధ్యక్షుడు రాందాస్,సిహెచ్ ఎల్లన్న, మాదిగ మహిళలు,మాదిగ సంఘం సభ్యులు అధికార ప్రతినిధులు కేక్ కట్ చేసి సీట్లు పంచారు.ఎమ్మార్పీఎస్ కత్తిబాబు మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ జన్మదినని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు సాయన్న, పోతన్న, భోజన్న, మారుతీ, ఆనంద్, బాబు, ఆడెల్లు, సాయినాథ్, నవీన్, దినేష్, పోచీరం, లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** ఎస్‌సి వర్గీకరణ కోసం 31 ఏళ్లుగా పోరాడుతున్న ఎంఆర్‌పిఎస్ కృషి అభినందనీయం అని మండల ఇన్‌చార్జి ఉట్ల సిద్దార్థ అన్నారు. సోమవారం సిర్పూర్ టి మండలంలో మందకృష్ణ మాదిగ జన్మదినం, ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల అశోక్, ఇప్ప రవిశంకర్, గద్దల ప్రవీణ్, నేరెళ్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మందమర్రి :** సమాజంలో అసమానతలను నిర్మూలించేందుకు ఎంఆర్‌పిఎస్ ఆవిర్భవించిందని మండల ఇన్‌చార్జి జీడి సారంగం మాదిగ అన్నారు. సోమవారం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నల్లాల చలపతి మాదిగ



జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సారంగం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగలకు ఆత్మగౌరవం సాధ్యమైందని, పేదల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ పలు పోరాటాలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల రాజు, కంబల రాజనర్సు, కాజాల శంకర్, దాసరి రాజ నర్సు, సంగి సంతోష్, ఉప్పులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బైంసా :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం మూలంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ అన్నారు.సోమవారం బైంసా మండలం



లోని బిజ్జూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.వర్గీకరణ పోరాటంతో పాటు పేదల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మందకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మందకృష్ణ పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది బిజెపి అని అన్నారు.ప్రధానమంత్రి మోదీ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో ఆయన మందకృష్ణను ఆత్మీయ ఆలింగనం చేసుకొని మాట ఇచ్చారన్నారు.సుప్రీంకోర్టు తీర్పు వెలుపడ్డాక వర్గీకరణ సాధ్యమైందన్నారు.అసెంబ్లీలో సైతం అందరి మద్దతుతో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిందని,ఎస్సీ వర్గీకరణ చేపట్టింది మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రమేనన్నారు.మాదిగల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, తన వంతుగా అభివృద్ధికి పాటుపడతానన్నారు.గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతించి,శాలవాతో సత్కరించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,సీనియర్ నాయకులు ఏనుగు గంగారెడ్డి,మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్,బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మా రెడ్డి,స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి వెంకట్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సట్ల సాయినాథ్,ఉపాధ్యక్షుడు మహేందర్,సోనారి యోగేష్ సెక్రటరీ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని చిక్లీ గ్రామంలో ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మందకృష్ణ మాదిగ పుట్టిన రోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. జెండావిష్కరణకు ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి హాజరై జెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మమత, పద్మ, రమేష్, కాశీరాం, భోజన్న, నరేందర్, శ్రీకాంత్, బాబురావు, గంగన్న, బాబన్న, దేవుబాయిపాల్గొన్నారు.



## కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలం లోని గడ్ చందా గ్రామంలో ఏర్శెల్ల భోజన్న 15 గొర్రెలకు కుక్కలు ప్రొద్దున పూట మూడు గంటల సమయంలో దాడి చేసి హతా మార్చిన వని దాదాపు అక్షన్నర నుండి రెండు లక్షల వరకు భోజన్న నష్టపోయారని ప్రభుత్వం అధి కారులు నాయకులు స్పందించి ఆర్థిక సహాయం అంతించాలని తెలపడం జరిగింది. అలాగే గ్రా మస్తులు,మాజీ ఎంపిటిసి జీవన్ మాట్లాడుతూ గ్రామంలో పిచ్చికుక్కలు బాగా తిరుగుతున్నా యని బాట సొరులకు పెద్దలకు పిల్లలకు ఇబ్బం దులు కలగకుండా అధికారులు కుక్కలను తరి మికొట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని ఎర్వచింతల్ గ్రామా నికి చెందిన కొంద్ర లక్ష్మి కి సీఎం సహాయనిది నుంచి రూ.14 వేల చెక్కు మంజూరు అయింది. ఈ మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆదేశాల ప్రకారం ఆ గ్రామ కాంగ్రెస్ నాయ కులు కోదారి నరేస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అడ్వాల చిన్న రాజన్న స్థానిక కాంగ్రెస్ నాయకు లతో కలిసి సోమవారం కొంద్ర లక్ష్మి కి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు.బాధిత కుటు ంబం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.వీడీసీ అధ్య క్షుడు రవీందర్,గ్రామ కాంగ్రెస్ నాయకులు బిక్కు నాయక్, రవి, కలిరాం పాల్గొన్నారు.

## 9న సార్వత్రిక సమ్మె

ప్రజాపక్షం/మందమర్రి : కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం 9వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వ హించనున్న సమ్మెను విజయవంతం చేయాలని జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రి ఏరియా వర్క్‌షాప్‌లో ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ అధ్యక్ష తన జెఎసి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరే కంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, చంద్రశేఖర్, మేడిపల్లి సంపత్, రాజేందర్, బానయ్య, ఎగ్గేటి రాజేశ్వరరావు, తిరుపతి, ములకలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సబ్బెపల్లి విద్యార్థులకు బాసర ఐఐఐటిలో చోటు

ప్రజాపక్షం/హాజీపూర్ : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి హాజీపూర్ మండలంలోని సబ్బెపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటిలో చేరడం గర్వకారణమని ప్రధానో పాధ్యాయులు వి.సుధారాణి అన్నారు. హాజీ పూర్ మండలంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ సబ్బెపల్లి పాఠశాల నుంచి 2024, 25 విద్యాసంవత్సరా నికి బాసర ట్రిపుల్ ఐటిలో చిందం త్రిలోక్య, సల్లం లోహిత సీట్లు సాధించారని ఆమె తెలి పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిం చిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఐఐఐటిలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యా ర్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 8గంటల పని సమయాన్ని 12గంటలకు పెంచేందుకు కుట్ర

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : కార్మికుల హక్కులను కాపాడే దుకు జులై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జెఏసి పిలుపునిచ్చింది. సోమవారం ఆర్‌కె 7, ఆర్‌కె న్యూటెక్ గనుల్లో నిర్వహించిన ద్వార సమావేశాల్లో జెఏసి నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధా నాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకు రావడం ద్వారా కార్మికులను కేవలం పని యంత్రాలుగా మల చాలనుకోవడం సరికాదన్నారు. 8 గంటల పని సమయాన్ని



12 గంటలకు పెంచే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పేర్కొ న్నారు. బొగ్గు గనులు, బ్యాంకులు, ఎల్ఐసి, రవాణా వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు మార్గం సిద్ధం చేసేందుకు కేంద్రం చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యా ప్తంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జూలై 9న జరగనున్న సమ్మెలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని కేంద్రానికి గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో జెఏసి నేతలు కందికట్ల వీరభద్రయ్య, ఎస్‌కె బాజీ సైదా, కొట్టే కిషన్ రావు, సంపత్, బద్రి బుచ్చయ్య, జెట్టి శంకర్రావు, కల వేన కుమారస్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, తుమ్మల రాజా రెడ్డి, చంద్రశేఖర్, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, బండి రమేష్, పొగాకు రమేష్, లాల, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి

ప్రజాపక్షం / నస్పూర్ :పెండింగ్ కేసులు, నేరస్థుల అరెస్టు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్‌కు సంబంధి చిన వ్యవహారాలపై విచారణ వేగవంతం చేసే విధంగా సంబంధిత ఎస్‌హెచ్‌ఒలు తగిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరా లను, రికార్డులను, పెండింగ్ కేసులను పరిశీలించారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించా లని, మహిళలపై జరిగిన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, కోర్టుల్లో నిందితులకు శిక్ష పడేలా తగిన ఆధారాలను సమీకరించి చార్జిషీట్‌ను సమయానికి దాఖలు చేయాలని సూచించారు. మిస్సింగ్ కేసుల్లో అధి కారుల స్పందన స్పష్టంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిం చాలని, దొంగతనాలు జరగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విజిబుల్ పోలీ సింగ్, గస్తీ ముమ్మరం చేయాలని అన్నారు. ఇప్పటికే



జరిగిన చోరీల కేసుల్లో నిందితులను గుర్తించడంతో పాటు, చోరీగా వెళ్లిన వస్తువులను స్వాధీనం చేసుకోవ డంలో సమయస్ఫూర్తిగా దర్యాప్తును కొనసాగించాలని తెలిపారు. రోడ్డుప్రమాదాల నివారణ కోసం సంబంధిత శాఖలతో కలిసి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాల న్నారు. స్టేషన్ సందర్శన సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రూరల్ సిఐ ఎ. అశోక్, నస్పూర్ సిసి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ ఉపేం దర్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : స్థానిక అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విద్యార్థి నిరుద్యోగ జెఏసి జిల్లా కన్వీనర్ పొన్న రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కాగజ్ నగర్ పట్ట ణంలో జెఏసి ఆధ్వర్యంలో సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యానికి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి చెందిన 150 మందికి పైగా నిరుద్యో గులు ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ అర్హతలు కలిగి ఉన్నా, పేపర్ మిల్ యాజమాన్యం వారి అవసరాలను పట్టించుకోవడంలే దని, 2018లో మిల్ పునఃప్రారంభం సమయంలో స్థానికులకు ఉద్యో గాలు కల్పిస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. తమ వైఖరిలో పేపర్ మిల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వ రాయితీలు పొందినా స్థానికులకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యుఐ ముజామిలుద్దిన్ హైమద్, జెఏసి నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్, అఖిల్, స్థానిక నిరు ద్యోగులు పాల్గొన్నారు.

## బాధిత యువకుడికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం / జన్నారం : బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పొనకల్ గ్రామానికి చెందిన యువకుడు ధుమల్ల రాజుకుమార్‌కు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రూ. 15,000 ఆర్థిక సహాయం అందిం చింది. రాజుకుమార్ ప్రస్తుతం కరీంనగర్‌లోని అకిరా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. సుమారు రూ. 15 లక్షల ఖర్చు ఉంటుందని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల విజ్ఞప్తిపై సమితి సభ్యులు ముందు కొచ్చి ఈ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో



ఎరుకల రాజుగౌడ్, మహమ్మద్ అలీం, దుమ్మళ్ళ ఎల్లయ్య, కల్లెడ భూమయ్య, తాళ్లపెల్లి రాజేష్, సంద సుదర్శన్, లింగం అంజన్న, షేక్ ఫయాజ్, మెరుగు సత్యగౌడ్, జంగా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు మెరుగైన స్కానింగ్ సేవలు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్‌రాజ్

ప్రజాపక్షం / మంచిర్యాల ప్రతినిధి : గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా జిల్లా స్థాయిలో పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. స్కానింగ్ సేవలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు, రేడియాలజీ సేవల్లో సమన్వయాన్ని పెంచేందుకు సోమ వారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ రాజ్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో స్కానింగ్‌కు అధిక రద్దీని తగ్గించే దుకు బెల్లంపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోనే స్కానింగ్‌లు నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలి పారు. గర్భిణులకు అందించే టిఫా స్కాన్ సేవలు, ఇతర స్కానింగ్ లను పర్యవేక్షించడం, రేడియాలజిస్టుల భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో పిసిపిఎన్‌డిటి చట్టానికి అనుగుణంగా స్కానింగ్ ప్రక్రియను నిర్వహిం చాలని, వైద్య సిబ్బందికి చట్టంపై అవగాహన కల్పించాలని నిర్ణయిం చారు. గర్భిణుల సమాచారాన్ని నమోదు చేసి, అవసరమైన స్కానిం గ్‌లు ఏ తేదీన ఎవరికి అవసరమో ముందుగానే నిర్ణయించడానికి చర్యలు చేపట్టాలని తీర్మానించారు. అంతేకాకుండా, జిల్లాలోని 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఎక్స్ రేలు నిర్వహించడానికి రేడియాలజిస్టులు ముందుకు రావాలని, టిబి నియంత్రణలో భాగంగా స్క్రీనింగ్ ప్రక్రియను బలోపేతం చేయాలని సూచించారు.జిల్లా ప్రభుత్వాసుపత్రి, వైద్య విధాన పరిషత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విభాగాలు సమన్వయంతో మెరుగైన వైద్య సదుపా యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రభు త్వాసుపత్రి సంచాలకులు డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ భీమ్, డాక్టర్ కృపాబాయి, డాక్టర్ రవి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ దేవేందర్ నాయక్, రేడియాలజిస్టులు డాక్టర్ సుధాకర్ నాయక్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సురేందర్, ఎన్‌టిఈపి వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## ఒప్పంద పద్ధతిన పనిచేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం / ఆసిఫాబాద్: జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో, యుఆర్ఎస్ లో ఖాళీగా ఉన్న పోస్టు లను ఒప్పంద పద్ధతిన భర్తీ చేసేందుకు అర్హత గల అభ్య ర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యా లయంలో 2 ఎఎన్ఎం, 3 అకౌంటెంట్ పోస్టులకు మహిళ అభ్యర్థులు, యుఆర్ఎస్‌లో 1 అసిస్టెంట్ కుక్, 1 నైట్ వాచ్మెన్, 1 డే వాచ్మెన్ పోస్టులకు మహిళ, పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుం దని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన వారై ఉండా లని, 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు స్టడీ సర్టిఫి కెట్ ఆధారంగా స్థానికత నిర్ధారిస్తామని, 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణ అందరి బాధ్యత

ప్రజాపక్షం/పెంచికల్ పేట్ : మాదక ద్రవ్యాల వినియో గాన్ని అరికట్టడం అందరి బాధ్యత అని కాగజ్‌నగర్ రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యా ర్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై నిర్వహిస్తున్న అవ గాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. నేరాలు జరిగిన తర్వాత కేసులు పెట్టడం కంటే, నేరాలు జరగకుండా నివారించడమే అత్యంత ముఖ్యమని సిఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈగల్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఎవరైనా మాదక ద్రవ్యాల బారిన పడిన సందర్భంలో, వారికి సంబంధించిన సమాచారాన్ని ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా తెలియజేయాలని కోరారు. మాదక ద్రవ్యాల బారిన పడిన బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తా మని, వాటి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వ్యసనాలకు దూరంగా ఉండా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్ కుమార్, ఎఎస్ఐ ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయనిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈత మొక్కలు నాటిన అధికారులు

**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జాకోరా గ్రామ పంచాయతీ పరిధిలో మండల పరిషత్ అధికారులు సోమవారం ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. జాకోరాలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. వనమహోత్సవంలో భాగంగా నిజాంసాగర్ కెనాల్ కట్ట వద్ద ఈత మొక్కలను నాటించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మారుతి, ఈసీ అరుణ్ కుమార్, టీఎ లు సురేష్, వినోద్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/బోధన్:** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని బోధన్ పట్టణ సిఐ వెంకట్ నారాయణ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని విద్యా వికాస్ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన, ట్రాఫిక్ అవగాహన, ర్యాగింగ్ వ్యతిరేక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై కూతుర్ని చంపిన తల్లి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మద్యానికి బానిసై కన్న కూతురిని చంపిన సంఘటన భీమ్‌గల్ మండలం గోన్‌గొప్పుల గ్రామంలో చోటు చేసుకుంది.సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్‌రెడ్డి,ఎస్ఐ సంజీవ్‌లు ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంగోని మల్లేష్ ,సిర్సురమ్యలకు గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది ఇప్పుడు వారికి ఐదు నెలల కూతురు.భార్య రమ్య తాగుడుకి బానిసకావడంతో భార్యభర్తలకు తరుచు గొడవలు జరుగుతన్నాయని ఎస్ఐ తెలిపారు.తన కూతురిని పట్టించుకోకపోవడంతో రమ్యను మల్లేష్ మందలించడంతో తన కూతురి కారణంగా తమ సంసారంలో గొడవలు జరుగుతున్నాయన్న కోపంతో ఆదివారం నాడు మల్లేష్ పని నిమిత్తం బయటకి పోయిన సమయంలో రమ్య తన కూతురిని చంపిందని ఎస్ఐ ఎలిపారు.భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంజీవ్ తెలిపారు.

## మైక్ వితరణ

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థుల విన్నపం మేరకు ఈఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ 16 వేల రూపాయల విలువగల మైక్‌సెట్, స్పీకర్ సౌండ్ సిస్టమ్ వితరణ చేశారు. గత వారం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ విజయానంద్ రెడ్డి, లెక్చరర్‌లు విద్యార్థులు, ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్‌ను ఆర్మూర్ ఫౌండేషన్ కార్యాలయంలో కలిసి, తమ కాలేజీకి మైక్ సెట్ లేదని, ఏ కార్యక్రమం జరిగినా అసలు మైక్ సెట్ లేనందువల్ల ఏ కార్యక్రమం చేయలేకపోతున్నామని, ఫౌండేషన్ తరఫున సహాయం చేయమని కోరగా, వెంటనే స్పందించి సిఎ రాజశేఖర్ మైక్ సెట్ కొని కాలేజీ యాజమాన్యానికి సోమవారం అందించారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం హర్షం వ్యక్తం చేసి రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు బట్టు నరేందర్, జి. శ్రీనివాస్, ఏ. చంద్రమోహన్, యం.లక్ష్మణ్, సి. నరేష్, జె. గంగాధర్, అర్గుల్ సురేష్, రాజేష్, జక్కుల చంద్రశేఖర్, రాం ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య, నారాయణ పాఠశాలలు తక్షణమే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలో గుర్తింపు లేకుండా అక్రమంగా శ్రీ చైతన్య,నారాయణ పాఠశాలలు నడుపుతున్నారని,తక్షణమే రద్దు చేయాలని,అలాగే నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ట్రస్మా( తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) మరియు జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల విభాగానికి వినతి పత్రం సమర్పించింది.ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీచైతన్య,నారాయణ కార్పొరేట్ సంస్థ పేరుతో అనుమతులు లేకుండా.గత ఐదు సంవత్సరాలుగా కొన్ని పాఠశాలలు కేవలం ఏడవ తరగతి వరకు మాత్రమే అనుమతులు కలిగి ఉన్నప్పటికి,పదవ తరగతి క్లాసులు నిర్వహిస్తున్నాయని వారు పేర్కొన్నారు.అంతేకాకుండా పలు పాఠశాలలు నిర్దేశిత సమయాలను అతిక్రమించి నడుస్తున్నాయని ఫిర్యాదు చేశారు.ఈ విషయమై ఇప్పిటికే డీఈఓ కి పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ,ఎటువంటి చర్యలు తీసుకోలేదని ట్రస్మా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థులు చదవడం వల్ల వారి సర్టిఫికెట్లు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ట్రస్మా నాయకులు తెలిపారు.నేటి కాలంలో విద్యార్థికి సర్టిఫికెట్లు ఎంత ముఖ్యమో ఆలోచించి విద్యార్థుల భవిష్యతును దెబ్బతీయవద్దని వారు అధికారులను కోరారు.ఈ విషయంలో వచ్చే వారం లోపల చర్యలు తీసుకోనట్లయితే,జిల్లాలోని రెండు ట్రస్మా సంఘాల ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు,గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,టౌన్ బాధ్యులు చంద్ర గౌడ్,శ్రీధర్,పద్మనాభగౌడ్,శ్యామ్ ప్రకాష్,వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సమస్యపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ట్రస్మా డిమాండ్ చేసారు.

## త్వరలో రూ.87కోట్లతో అర్లి బ్రిడ్జి నిర్మాణం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** 87 కోట్ల రూపాయల నిధులతో త్వరలో అర్లీ నిర్మాణాన్ని చేపట్టనున్నామని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు.సోమవారం మండలంలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముభారక్ 35 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గం దురదృష్టమో,గత రాజకీయ నాయకుల తప్పిదమేమో గాని అప్పటి ప్రభుత్వం 46 కోట్ల నిధులు మంజూరు చేస్తే,టెండర్ ప్రక్రియ జరగక పోవడం మూలంగా నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. వంతెననిధులు మంజూరు ఇవ్వాలని శాసనసభలో రాత్రి 11.30 గంటలకు అసెంబ్లీలో సమస్యను విన్నవించడం జరిగిందని హ్యామ్ పథకం కింద 87 కోట్ల నిధులు మంజూరు కానున్నాయని,రెండు నెలల్లో నిర్మాణ పనుల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. మంత్రి కోమటరెడ్డి వెంకటరెడ్డి తో రోడ్ల సమస్యలపై చర్చించడం జరిగిందని పంచాయతి రాజ్ లో 127 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు.10 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో లోకేశ్వరం మండలానికి అన్యాయం జరిగిందని ఎత్తిపోతల పథకాలు అన్నిటిని ఉపయోగంలోకి తెచ్చి రైతాంగానికిప సాగు నీరు.అందిస్తామన్నారు.రాజకీయాల కతీతంగా నాయకులందరూ అభివృద్ధికి పాటుపడాల్సిందిగా సూచించారు.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ నాయకులుకోరారు. సోమవారం పిసిసి నాయకులను యూత్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. పార్టీ కార్యశీలక కార్యక్రమాల్లో రాబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఎడపల్లి మండలానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, అలాగే కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ సభ్యులు రామకృష్ణలను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికల్లో యువతకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా వారు పిసిసి నాయకులతో చర్చించారు. యువతకు అవకాశాలు కల్పిస్తే పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ఎన్నికల్లో విజయం సాధించడానికి తమవంతు పాత్ర పోషిస్తామని యువజన కాంగ్రెస్ ప్రతినిధులు తెలిపారు. ఈ బేటిలో యువత ఆకాంక్షలను పిసిసి నాయకులకు వివరించారు. ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, ఎడపల్లి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజశేఖర్, యువ నాయకులు రాము పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఊరుకోం

**ప్రజాపక్షం/లక్ష్మణ్‌చందా/దిలావర్పూర్/నర్సాపూర్ జి :** లక్ష్మణ్‌చందా మండలం బోరిగావ్ గ్రామంలో బస్టాండ్ వెనక గల 3 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనంకు కేటాయించగా,కొందరు అధికార పార్టీకి చెందిన వ్యక్తులు,రాత్రికి రాత్రి ప్రకృతి వనంలోని చెట్లను తొలగించి,కబ్జాకు పాల్పడ్డారు.విషయం తెలుసుకున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సోమవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు.అనంతరం అధికారులను ఆదేశించి కబ్జాకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్నయ్య,నాయకులు అడ్వాల రమేష్,మాజీ ఎంపీటీసీలు ఓస రాజేశ్వర్, సురేష్, మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి,అట్ల రాంరెడ్డి, లక్ష్మణ్, పోషెట్టి, వేణు గౌడ్,మోహన్,మోహన్ రెడ్డి, గంగాధర్, ప్రవీణ్, సంతోష్, భాస్కర్, శ్రీనివాస్, అమర్ సింగ్, శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

సారంగాపూర్ మండల కేంద్రంలోని 123 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్,మండల అధ్యక్షుడు నరేందర్,నాయకులు అర్జున్,శ్రీకాంత్ రెడ్డి,మహిపాల్, దత్తూరం, సవీన్, కోడె సుధాకర్, గంగారాం, విజయ్, లక్షణ్, రాజు, పోషెట్టి, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణి చేశారు.అనంతరం మండల అధికారులతో సమీక్ష సమావేవం నిర్వహించారు.మండలంలోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చి,వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బెల్లం, పటిక రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఆటోలో తరలిస్తున్న గుడుంబా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం పటిక ను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు.నిర్మల్ ఎక్సజ్ ఇన్స్పెక్టర్ రంగాస్వామి తెలిపిన ప్రకారం ఖానాపూర్ మండలంలోని గోడల్పంపు గ్రామం కి చెందిన కరిపే రాజకుమార్ అనే వ్యక్తి ఖానాపూర్ పట్టణం నుండి బీర్నేంది గ్రామంకి ఆటో లో గుడుంబా తయారీ ముడిపదార్థాలు అయినా నల్ల బెల్లం,పటిక రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.అతని వద్ద నుండి 110 కిలోల నల్ల బెల్లం 20 కిలోల పటిక అదే విధంగా అతనీ ఆటోను స్వాధీనం చేసుకునట్లు తెలిపారు.అతనిపై కేసు నమోదు విచారిస్తున్నామని తెలిపారు.ఇందులో నిర్మల్ ఎక్సజ్ సబ్ ఇన్స్పెక్టర్ లు అభిషేకర్,వసంతరావు సిబ్బంది వెంకటేష్,హరీష్,నరేందర్ పాల్గొన్నారు.

## వృత్తిపరంగా వర్క్ స్కిల్స్, టెక్నిక్స్ అవసరం

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** మహిళా పోలీసు సిబ్బందికి వృత్తిపరంగా వర్క్ స్కిల్స్, టెక్నిక్స్ అవసరముందని, మెలకువలతో కూడిన శిక్షణ అవసరమని పోలీసు కమిషనర్ పి. సాయిచైతన్య అన్నారు. సోమవారం కమిషనరేట్‌లో మహిళా పోలీసు సిబ్బందికి స్కిల్స్ డెవలప్‌మెంట్, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో, మహిళా సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వినూత్న కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న పరిస్తితుల దృష్ట్యా అధునాతనమైన స్కిల్స్, టెక్నిక్స్ జాగ్రత్తలు, మహిళలకు తమపై తమకు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలన్నారు. ఈ శిక్షణను ప్రతి మహిళా సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శిక్షణ వారంరోజుల పాటు ఉంటుందని కొత్త రకాల పద్ధతులను తెలుసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణను ప్రభుత్వ స్కూళ్లలో పిఇటిలు / పి.డిలుగా ఉన్న రెజ్లింగ్, జూడోలలో జాతీయ పతకాలు తీసుకున్న టీచర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డిసిపి (ఏఆర్) రామచంద్రరావు, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్‌రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్లు సతీష్, శేఖర్ బాబు, ప్రభుత్వ స్కూళ్లకు చెందిన సంతోషి రుద్రూర్ హైస్కూల్, అనిత గుండారం జడ్పిహెచ్ఎస్ స్కూల్, రజని దేగాం జడ్పిహెచ్ఎస్ స్కూల్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

**ప్రజాపక్షం/బోధన్:** మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి కోర్టు రెండు రోజుల జైలు శిక్షను విధించింది. బోధన్ పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిస్తున్న ఎత్తొండ గ్రామానికి చెందిన జుక్కంటి లక్ష్మయ్య, బోధన్‌లోని శక్కర్ నగర్ కాలనీకి చెందిన చండాలియా భరత్ కు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పరచగా రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో వెంకట నారాయణ తెలిపారు.

## ట్రిపుల్ ఐటికి విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం /నందిపేట్ :** నందిపేట్ మండలం నుంచి ట్రిపుల్ ఐటి కళాశాలకు 22 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని ఎంఈవో గంగాధర్ తెలిపారు. వెల్మల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు, ఐలాపూర్ నుంచి ముగ్గురు, తల్వేద నుంచి నలుగురు, నూత్‌పల్లి గురుకులపాఠశాల నుంచి ఏడుగురు, ఆంధ్రనగర్ పాఠశాల నుండి ఒకరు ఎంపికయ్యారని ఆయన చెప్పారు.

## విద్యార్థులకు స్కూల్ ఐడి కార్డుల పేరిట వసూళ్ల దందా

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** రాజు మారిన రాజ్యంలో తీరు మారదం లేదన్నట్లుగా ఉంది ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల తీరు మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్ యాజమాన్యం తీరులో మాత్రం మార్పు రావడం లేదు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విద్యా సంవత్సరం పేరిట అనేక రకాలుగా వసూలు చేస్తున్నారు విద్యార్థుల ఫీజులు నిర్ణయించే సమయంలోనూ పేరెంట్స్ కమిటీలను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకున్నారు అనే వాదనతో పాటు విద్యార్థుల తల్లి దండ్రుల నుండి ఐడి కార్డుల పేరిట ఒక్కొక్క విద్యార్థి నుండి వంద రూపాయలు వసూలు చేస్తున్నట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం పైన అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పేరుతో విద్యార్థులకు డైరీ ని తామే ముద్రించి ఇస్తున్నామని ఒక్కో డైరీ కి ఎనభై రూపాయలు వసూలు చేస్తున్నారు. పేరుకేమో మిషనరీ పాఠశాలగా గుర్తింపు పొంది ఆ పాఠశాలలో ఏ ఒక్క పేద విద్యార్థికి కూడా ఇంతవరకు ఉచిత విద్యను అందించిన దాఖలాలు లేవు అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఐడి కార్డులకు అధికంగా వసూలు చేయడం చాలా బాధాకరమని ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న మేరీ మీడియా ట్రిక్స్ హై స్కూల్ యాజమాన్యం తక్కువ డబ్బులకే ఐడి కార్డులు ముద్రించి ఇవ్వాలి గాని ఐడి కార్డులు తయారు చేసే ఫోటోగ్రాఫర్స్ తో కుమ్మక్కై గతంలో తక్కువ డబ్బులకు ఐడి కార్డులను తయారుచేసిన స్థానిక ఫోటోగ్రాఫర్లకు అవకాశం ఇవ్వకుండా క్వాలిటీ ఐడీ కార్డుల పేరు చెప్పి ఒక్కొక్క విద్యార్థి నుండి వంద రూపాయల వసూలు చేయడం చాలా బాధాకరమని మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్లో మొత్తం తొమ్మిది వందల మంది విద్యార్థులు ఉన్నారని తొమ్మిది వందల మంది విద్యార్థులకు గాను తొంభై వేల రూపాయలు ఐడి కార్డుల పేరిట వసూలు చేస్తున్నారు. ఈ విధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక విధాలుగా డబ్బులు వసూలు చేస్తున్న మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్ పై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరెంకల సురేష్ డిమాండ్ చేశారు.

## సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపాలి

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నూతనంగా చేపడుతున్న సెల్ ఫోన్ టవర్ నిర్మాణ పనులను ఆపాలని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామంలో సెల్ టవర్ నిర్మాణ పనులు చేపట్ట వద్దని స్థానికులు కోరుతున్నారు. దీనికి కారణం, టవర్ నుండి వెలువడే రేడియేషన్ వల్ల దీనికి ప్రధాన కారణం, టవర్ నుండి వెలువడే రేడియేషన్ వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని వారు భయపడుతున్నారు. ముఖ్యంగా, క్యాన్సర్, జ్ఞాపకశక్తి కోల్పోవడం, పుట్టుకతో వచ్చే లోపాలు వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి ఆందోళన విషయం తెలుసుకున్న ముత్తారం ఎస్సై సంఘటన స్థలానికి వచ్చి గ్రామస్తులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

## జిఒ 282ను వెంటనే వెనక్కి తీసుకోవాలి



**ప్రజాపక్షం/ముత్తారం/ మంథని :** కాంగ్రెస్ తెచ్చిన జీవో నెంబర్ 282ను వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు.సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మంథనిలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 282 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కార్మికులు మే డే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాల స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటల పని దినాన్ని అమలు చేయాలని జీవో నెంబర్ 282ను తీసుకువచ్చిందని ఇది చాలా అన్యాయమని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్న నరేంద్ర మోడీ విధానాలలో కాంగ్రెస్ ప్రభుత్వం భాగస్వామ్యం కావద్దని అన్నారు 10 గంటల పని దినాలను తీసుకువచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జీవోను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిప్పకుర్తి చందు,సింగారపు గట్టయ్య,మల్లేష్,రాజేష్, జంపయ్య,భాగ్య పోసమ్మ తో పాటు పాల్గొన్నారు.

## 9న పాఠశాలలో మధ్యాహ్నం భోజనం బంద్

**ప్రజాపక్షం/ముత్తారం :** ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు పాల్గొనన్నున్న సందర్భంగా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిలిపివేస్తున్నట్లు మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తమ డిమాండ్లతో కూడిన వినతి అందించామని తెలిపారు. వంట కార్మికులకు భద్రత కల్పించాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పిస్తూ వారికి గ్రాట్యూటి, పెన్షన్, ఈ,యస్,ఐ తోపాటు తదితర సౌకర్యాలు కల్పించాలని, మధ్యాహ్నం భోజనం కార్మికులకు ప్రమాద బీమా పథకం వర్తింపజేయాలని, ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వంట కార్మికులకు పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్లతో వినతి పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించారు. అలాగే ఆగస్టు 15వ తేదీ నుండి మధ్యాహ్నం భోజనం కార్మికుల నిరవధిక సమ్మె కార్యక్రమం ఉంటుందన్నారు. ఆగస్టు 14వ తేదీ లోగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మధ్యాహ్నం భోజనం కార్మికులకు గౌరవ వేతనం చెల్లించిన పక్షంలో నిరవధిక సమ్మెలో పాల్గొంటామని మధ్యాహ్నం భోజనం కార్మికులు తెలిపారు.

## 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు వామపక్షాల మద్దతు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. సోమవారం సిపిఐ కార్యాలయంలో వామపక్షాల సమావేశం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ నాయకులు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల శ్రమను కార్పోరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 2014 నుంచి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పరిశ్రమలతో పాటు వ్యవసాయ రంగంలోనూ అనేక ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందన్నారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవని అన్నారు. చారిత్రాత్మక ఉద్యమంతో వాటిని మోదీ ప్రభుత్వం పక్కనపెట్టి దొడ్డిదారిన మరో రూపంలో అమలుకు పూనుకుంటుందని విమర్శించారు. కార్మిక కోడ్‌ల ద్వారా కార్మికుల హక్కులు కాలరాసి పారిశ్రామిక యజమానులకు అధికారాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శిచారు. గ్రామీణ ఉపాధి పథకం పటిష్టం చేయడానికి బదులు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీని ఉరితీస్తున్నారన్నారు. పని దినాలను 200కు పెంచాలని, రోజు కూలీ రూ.600 గా నిర్ణయించాలనే డిమాండ్‌ను పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తూ కార్పోరేటీకరణ దిశగా బిజెపి ప్రభుత్వం తమ విధానాలను అనుసరిస్తుందన్నారు. ఎనిమిది గంటల పనిని పాతరేసి కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం పది గంటల పనికోసం జీవో తీసుకురావడం అవివేకమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీలు వేరైనా తమ ఎజెండా ఒకటేనని జీవో 282 సూచిస్తుందన్నారు. హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుడికందుల సత్యం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, బీర్ల పద్మ, కొట్టె అంజలి తదితరులున్నారు.

## మాదిగ అమరవీరుల కృషి ఫలితమే ఎస్‌సి వర్గీకరణ



**ప్రజాపక్షం/ముత్తారం :** మాదిగ దండోరా ఉద్యమం 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాదిగ అమరవీరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటా దండోరా జెండాను ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షుడు కాసిపేట మధునయ్య ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మధునయ్య మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం పుట్టి 31 ఏళ్ల పురస్కరించుకున్నందున మండల కేంద్రంలో అమరవీరులకు నివాళులు అర్పిస్తూ జెండా ఎగరావేయడం జరిగింది అని తెలియజేసారు.గత 30 ఏళ్ల కాలంలో ఎన్నో నిర్బంధాలు కేసులు జైలు జీవితం అనుభవించి ఎట్టకేలకు మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ నెరవేరిందని సంతోషం వ్యక్తం చేసారు.రాబోవు భవిష్యత్తులో మాదిగ జాతి అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తామని తెలియజేసారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ మండల అధ్యక్షుడు కాజీపేట మధునయ్య, మండల ఉపాధ్యక్షుడు మేదరి శేఖర్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుముల వంశీ,అనుముల రవీందర్,యూత్ అధ్యక్షుడు రామిండ్ల శ్రీశైలం,ఇనుముల శ్రీనివాస్,ఇనుముల పోచం, ఇనుముల పవన్, ఇనుముల మధునమ్మ మేదరి రాజేశ్వరి తో పాటు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ‘బిర్లా’ విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ భవిత విశ్వనాథన్, పాఠశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి సుంకరి మురళీధర్ తెలిపారు. ఇటీవల గోదావరిఖనిలో జరిగిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని అనర్విన్య వెంగలదాసు 16 సంవత్సరాల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 12 వరకు మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సంధర్భగా వారు మాట్లాడుతూ అనిర్విన్య రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినిని, పాఠశాల ఫుట్‌బాల్ కోచ్‌లు అనుష్, సాయికిరణ్‌ను చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## రైతులకు కంది మినీ కిట్లు పంపిణీ

**ప్రజాపక్షం/కొత్తపలి:** కరీంనగర్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో సోమవారం కంది మినీ కిట్లను నూరు శాతం సబ్సిడీపై అధికారులు రైతులకు అందజేశారు. జాతీయ ఆహార భద్రతా పథకం 2025లో భాగంగా కరీంనగర్ డివిజన్‌లోని కరీంనగర్ రూరల్ మండలానికి కంది పంటకు సంబంధించి 5 మినీ కిట్లు, కొత్తపల్లి మండలానికి 15 కంది మినీ కిట్లు కేటాయించారు. ఈ మినీ కిట్లను జిల్లా వ్యవసాయ అధికారి కె.భాగ్యలక్ష్మి రైతులకు అందజేశారు. ఎల్ఆర్జీ 52 రకానికి చెందిన కంది అధిక దిగుబడిని అందజేస్తుందన్నారు. ఏడిఏ కె.రణధీర్, కొత్తపల్లి ఎఓ ఎం.కృష్ణ, కరీంనగర్ రూరల్ మండల ఏవో బి.సత్యం, అర్బన్ ఏవో ఎం.హరిత, ఆయా మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ కూలీలకు పది రోజులపాటు శిక్షణలో భాగంగా సోమవారం శిక్షణ డిఆర్డిఓ తోపాటు ఎంపీడీవో సురేష్ బ్యాంక్ అధికారులు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ2018 నుండి 2024 వరకు ఉపాధి హామీ పథకంలో వంద రోజులు నిండి ఉన్నవారికి ఎస్బిఐ బ్యాంకు వారి ఆధ్వర్యంలో పుట్టగొడుగులకు సంబంధించి పది రోజులు ట్రైనింగ్ ఇచ్చి రాతపూర్వకంగా కరీంనగర్ లో ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, అనంతరం సర్టిఫికెట్ కూడా ఇవ్వడం అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎస్బిఐ ఆధ్వర్యంలో పుట్టగొడుగులు పెట్టుకోవడానికి లోన్ సౌకర్యం ఇవ్వడం జరుగుతుందని పుట్టగొడుగులు మార్కెటింగ్ చేసే వీరిని కూడా బ్యాంక్ అధికారులు తెలుపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఉపాధి హామీ ఏపీవో దయమని తోపాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో స్మశానవాటిక భూమిని కాపాడండి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండే హిందూ స్మశాన వాటిక దారిని కబ్జా చేసిన ఎం.ప్రకాష్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా కిషోర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 793/ఏ/2, 793/బి ప్రభుత్వ భూమిలో హిందూ స్మశాన వాటికను నిర్మించగా దారి మెయిన్ రోడ్డు నుంచి లోపలికి వెళ్లే విధంగా ఉండేదని , ఆ దారిని రాజకీయ పలుకుబడి ఉపయోగించి ప్రకాష్‌రెడ్డి కబ్జా చేశారని ఆరోపించారు. ఫలితంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ దారి లేకపోవడంతో వేరే దారి నుంచి రావడం పట్టణ ప్రజలకు దూరభారమవుతుందన్నారు. గతంలోనూ ఆయన డబ్బు, రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ భూములను కబ్జాలు చేశారని, వెంటనే విచారణ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ, టిజిఈడబ్ల్యూఐడిసి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో డిఎంఎఫ్టి, ఇతర నిధుల నుంచి రోడ్లు భవనాలు ,శాఖ ద్వారా చేపట్టిన బ్రిడ్జి, రోడ్లు, ఆసుపత్రి , పాఠశాల భవనాలు,ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు.టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన 102 అభివృద్ధి పనులను సమీక్షించిన కలెక్టర్ వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఈఈ ఆర్&బీ భావ్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/చొప్పదం: చొప్పదండి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బొడిగె అజయ్ కుమార్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అసోసియేసణ్ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా నెల్లి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అనుమాండ్ల మహేష్, కోశాధికారిగా సింహాచలం కన్నా, ప్రచార కార్యదర్శిగా వడ్లూరి శశి, ముఖ్య సలహాదారులుగా తాటిపల్లి శివకుమార్, సిరిపురం శ్రీనివాస్, సామల కిషోర్, మాచర్ల శ్రీనివాస్, గజ్జల రమేష్, ఉడుత రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## చినుకు పడితే గ్రామాలు కంపు కొడుతున్నాయి

**ప్రజాపక్షం / మల్లాపూర్:** వర్షాకాలం కావడంతో చిన్నపాటి వానలకే డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో మురుగునీరు, వర్షపు నీరు రోడ్డుపై చేరి కంపు కొడుతున్న పంచాయతీ కార్యదర్శులు మాత్రం పట్టించుకోవడం లేదు. మొగిలిపేట గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు పాఠశాలకు వెళ్లే గ్రామం నడి మధ్యలో ఉన్న దారిలో డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలవడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలు, పొలం పనులకు వెళ్లే రైతులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం గ్రామస్తులు నడిచే దారిలో డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతూ కంపు కొడుతూ డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ చూపి రోడ్డుపై మురుగు నీరు పారకుండా, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. అదేవిధంగా చాలా గ్రామాలలో డ్రైనేజీలు పొంగి మురుగునీరు రోడ్లపై చేరి దోమలకి ఆవాసాలుగా మారుతున్నాయని, అధికారులు పట్టించుకోని డ్రైనేజీలను శుభ్రపరుస్తూ, వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చూడాలని కోరుతున్నారు.

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పరిశుభ్రతపై మండల ప్రజలకు ముందస్తు అవగాహన కల్పిస్తారా లేక నామమాత్రపు చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటారో చూడాలి మరి..

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కానుక నవీన్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కళ్ళపెల్లి హరీష్ ,ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాల ద్వారా సకల జనులకు మేలు చేశారని,పేద ప్రజలకు మంచి వైద్యం అందాలని ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు వితంతువులు గుండె జబ్బు పిల్లల కోసం ఇలా సమాజానికి సేవ చేయడం వలన సమాజం అండగా ఉండడం వల్ల పేద ప్రజల అభ్యున్నతి కోసం,ఎన్నో పోరాటాలు చేసి ఏ బి సి డి వర్గీకరణ నేడు సాధించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మారంపల్లి మల్లయ్య ,లచ్చయ్య ,హరీష్ ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క గంగ రాజం ,మారంపల్లి అర్జున్ ,చిర్ర దుబ్బయ్య ,గజ్జల కొమురయ్య ,చిన్న దుబ్బయ్య ,మారంపల్లి రఘు ,జేరిపోతుల మహేష్ ,మారంపల్లి మహేష్ ,కనుక రమేష్ ,మారంపల్లి మధు ,మారం పెల్లి రాజ నరసయ్య ,పెద్ద లింగయ్య ,దుబ్బయ్య పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** "ఇంటింటికి మన కౌశిక్ అన్న" కార్యక్రమంలో భాగంగా సోమవారం హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజు పల్లి, కనుకుల గిద్ద, జూపాక, చెల్పూర్, శాల పల్లి, ఇందిరానగర్, రాజపల్లి, రంగాపూర్, రాంపూర్, సిర్సపల్లి, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డిపేట, సింగాపూర్ గ్రామాలలో 31 మంది లబ్దిదారులకు రూ.లు 7,88,500రూ.లు విలువ గల సియంఆర్ఎఫ్ చెక్కులను ప్రతి లబ్దిదారుని ఇంటికి వెళ్లి హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలున్న ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తానని అన్నారు. ఆపద వస్తే అర్ధరాత్రి అయినా నేనున్నానంటూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ కొండల్ రెడ్డి, హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్ఓసిలు అందజేత



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన అంబటి రామయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స కోసం చేరడంతో వైద్య ఖర్చులకు ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతుండటంతో స్థానిక నాయకులు ఈ విషయం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకురాగా మంత్రి వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కొరకు 2 లక్షల 50 వేలు ఎల్ ఓ సి అలాగే మండల కేంద్రానికి చెందిన తోట గంగవ్వకు 75 000 వేల రూపాయల ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) మంజూరు చేయించి ఎల్ ఓ సి కాపీలను వారి కుటుంబ సభ్యులకు సోమవారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్న సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మ ణ్ కుమార్ కు ,ప్రభుత్వానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ ,మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి బూరుగుపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**ప్రజాపక్షం/రామడుగు:** చొప్పదండి నుంచి బూరుగుపల్లి వరకు రోడ్డు మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని బిజెపి రామడుగు మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే ఈ రోడ్డు మంజూరు అయ్యిందని, కానీ అప్పటి ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే కనీసం పట్టించుకోలేదన్నారు. కేవలం వారి ఇంటి ముందు మాత్రమే రోడ్డు వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చినుకు పడితే చిత్తడిగా మారి వాహనదారులకు , ప్రజలకు ఇబ్బందిగా మారుతోందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. లేని పక్షంలో బిజెపి ఆద్వర్యంలో అన్ని గ్రామాల ప్రజలను కలుపుకుని భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా గోరింటాకు పూజా మహోత్సవం

**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో ఆషాడమాసాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆద్వర్యంలో అయ్యప్ప సేవా సమితి మహిళా సభ్యులు ఘనంగా గోరింటాకు పూజా మహోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బొడిగె వెంకటేష్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఎంతో వైభవంగా గోరింటాకు పండుగ ఉత్సవాలను మహిళా సభ్యులు శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. గోరింటాకు పూజ మహోత్సవంలో పాల్గొన్న మహిళా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. హనుమాన్ భజనమండలి సభ్యులు భజన సంకీర్తనలతో ఆకట్టుకున్నారు. అనంతరం అన్న ప్రసాదం నిర్వహించారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ బొడిగె వెంకన్న, ఎలిగేటి రామ లక్ష్మ ణ్, క్యాషియర్ దండె సత్యానంద్, పిట్టల సత్యం, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మాజీ కౌన్సిలర్లు నలుమాచు జ్యోతి రామకృష్ణ, దండ జమున, కొత్తూరు స్వతంత్ర భారతి, దండ రాజయ్య, చీకట్ల లచ్చయ్య, గోపాల్ రెడ్డి, లక్ష్మ ణ్, బండారి వీర మల్లు, మహేష్ మహిళలున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు-ఎస్సై సాయికృష్ణ

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరిట మండలంలో వివిధ గ్రామాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని చిగురుమామిడి ఎస్సై సాయి కృష్ణ తెలిపారు. సోమవారం చిగురుమామిడి మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను చిగురుమామిడి పోలీసులు పట్టుకున్నారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేనందున ట్రాక్టర్లు నిలిపివేసి కేసు నమోదు చేసుకుని ట్రాక్టర్‌ను స్వాధీన పరచుకున్నారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## రైతులకు చిరు సాగు కంది విత్తనాల కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** ఆహారభద్రత మిషన్ 2025లో భాగంగా మానకొండూర్ డివిజన్ హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని చిగురుమామిడి మండలానికి కంది విత్తనాల కిట్లు సరఫరా చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ తెలిపారు.

ఎర్ర కంది రకం 30 మినీ కిట్లను వంద శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి పంటల దిగుబడి పెంచడమే లక్ష్యంగా ఎంచుకున్నామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో కంది సాగు చేసే ఎంపిక చేసిన రైతులకు విత్తనాలను ప్రజాప్రతినిధులు, అధికారులచే పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు కుత్బుద్దీన్, ఓరుగంటి భారతీదేవి, బొడిగె పర్శరాములు, మండల విస్తరణ అధికారులు ఫరీద్, అంజలి, సాయికుమార్, సతీష్, ప్రణయ్ తదితరులున్నారు.

# ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలం కోరపల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాలలో సోమవారం కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని నమ్మయ్య ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ 31 ఆవిర్భావంతో పాటు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వేల గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి రామంచ భరత్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంబాల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కోరపల్లి గిరవేన ఓదెలు, వెంకటేశ్వర్లపల్లి ఉపసర్పంచ్ పొల్సాని శ్రీనివాస రావు, నాయకులు బండారి రాజ్‌కుమార్, రేపెల్లి వెంకటేష్, కొండు బిక్షపతి, బండారి శ్రీధర్, రెంటాల మహేందర్, కొత్తగట్టు సంపత్, ఎండి రహీంద, గిరవేన సతీష్ కుమార్, బోయిని అంకుస్, మాట్ల సంజీవ్, ఓంకార్, గాజుల అర్జున్, పుల్లూరి రాజు తదితరులున్నారు.

# దేశరాజకీయాల్లో మున్నూరు కాపుల పాత్ర గొప్పది



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** మున్నూరు కాపు ముద్దుబిడ్డ, స్వాతంత్ర సమరయోధులు, పాండిచ్చేరి మొదటి గవర్నర్‌గా పనిచేసిన సయాజీ శీలం లక్ష్మణ్ 45వ వర్ధంతి సందర్భంగా మున్నూరు కాపు విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి నివాళులర్పించారు. ఈ మేరకు శీలం లక్ష్మణ్ జీవిత చరిత్రను వివరించే కరపత్రాన్ని మున్నూరుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ ఆవిష్కరించి మాట్లాడారు. స్వతంత్ర పోరాటంలోనే కాకుండా ఆధునిక భారత దేశ రాజకీయాల్లో మున్నూరు కాపుల పాత్ర అనిర్వచనీయమన్నారు. ఎందరో మున్నూరు కాపు వైతాళికులు అందించిన స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నలువాల రవీందర్, సత్తినేని శ్రీనివాస్, ముప్పిడి సునీల్, బండి ప్రశాంత్ కుమార్, బొల్లం లింగయ్య, బి.సంతోష్ పటేల్, మున్నూరు కాపు విద్యావంతుల వేదిక సభ్యులు పాల్గొని సీఎం లక్ష్మణ్‌కు నివాళులర్పించారు.

# టిజెఎస్ జిల్లా అధ్యక్షుడిగా మోరె గణేష్

**ప్రజాపక్షం/శంకరపట్నం:** తెలంగాణ జనసమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా మోరె గణేష్ ఎన్నికయ్యారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో సోమవారం జరిగిన టిజెఎస్ పార్టీ జిల్లా ప్లీనరీలో నూతన కార్యవర్గాన్ని పార్టీ వ్యవస్థాపకుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఈ కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా మామునూరి గణేష్, ఉపాధ్యక్షునిగా కర్రె సతీష్ యాదవ్, సహాయ కార్యదర్శులుగా గోపగోని అరుణ్, బల్లవీరు, అధికార ప్రతినిధిగా చిట్యాల భాను, యువజన సమితి జిల్లా అధ్యక్షునిగా అరికిల్ల భానుని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మోరె గణేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తానని, అదే విధంగా తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాంకు, రాష్ట్ర బాధ్యులు ముక్కెర రాజు, ధర్మార్జున్, ప్రవంతిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఔదార్యం



**ప్రజాపక్షం/చొప్పదండి:** మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో చొప్పదండి మండలం గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన పది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేష్ రెడ్డి, ఎంఈవో మోహన్‌లు హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎస్సై నరేష్‌రెడ్డి మాట్లాడుతూ చెడు వ్యసనాలను, చెడు స్నేహాలను వదిలి ఎంచుకున్న లక్ష్యాలకు చేరువ కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. టీనేజ్ వయస్సులో కలత కన్ఫ్యూజన్ ఒత్తిడిలు సహజమన్నారు. పెద్దలు, ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఎంఈవో మోహన్ మండల టాపర్స్‌గా నిలిచిన ముగ్గురికి రూ.1500 నగదు ప్రోత్సాహం అందించారు. చొప్పదండి గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయుడు ర్యాకం మహేష్ స్కూల్ టాపర్‌గా నిలిచిన విద్యార్థినీ హర్షినికి రూ.10 వేల నగదు ప్రోత్సాహకం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెక్సువల్ మసాజ్ పేరుతో మోసం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లో సెక్సువల్ మసాజ్ యాప్ ద్వారా యువకులను ట్రాప్ చేసి బెదిరించి డబ్బులు దోచుకుంటున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా తాళ్లపల్లి గ్రామానికి చెందిన పిపావత్ నగేష్(21) కరీంనగర్‌లో డిగ్రీ చదువుతూ రాంనగర్‌లోని ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఇటీవలే హైదరాబాద్‌లో స్పా మసాజ్ నేర్చుకున్న నగేష్ కరీంనగర్ వచ్చి గ్రైండర్ అనే డేటింగ్ యాప్‌ను ఉపయోగించి హోమో సెక్సువల్ మసాజ్‌లు చేయడం మొదలుపెట్టాడు. ఎవరైనా ఫోన్ చేసి కోరితే వారి వద్దకు వెళ్లి మసాజ్ చేసి డబ్బులు తీసుకునేవాడు. ఈ నెల 4న గ్రైండర్ యాప్ ద్వారా ఒక వ్యక్తి నగేష్‌ను సెక్సువల్ మసాజ్ కోసం పిలిచాడు. కరీంనగర్ నుంచి పెద్దపల్లి దారిలో ఉన్న ఎఫ్ఎం రేడియో స్టేషన్ వద్దకు రమ్మని చెప్పడంతో నగేష్ రాపిడోలో బైక్ బుక్ చేసుకుని అక్కడికి వెళ్లాడు. అక్కడ ఒక వ్యక్తిని పరిచయం చేసుకుని ఇద్దరూ కలిసి రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లారు. మసాజ్ గురించి మాట్లాడుతుండగా అప్పటికే రెండు వైపుల నుంచి వచ్చిన మరో ఇద్దరు వ్యక్తులు నగేష్‌ను దూషిస్తూ చేతులతో కొట్టారు. అతని వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారు. భయపడిన నగేష్ తన ఫోన్ పే ద్వారా వారి నెంబర్‌కు రూ.15 వేలు పంపించాడు. అలాగే జేబులో ఉన్న మరో రూ.2 వేలు, చేతికి ఉన్న వాచ్‌ను సైతం ఇచ్చేశాడు. విచారణలో వారు నేరం చేసినట్టు ఒప్పుకున్నారు. బషీర్ అనే మరో నిందితుడు పారిపోయాడని తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.14 వేల నగదు, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న బషీర్‌ను త్వరలోనే పట్టుకుంటామని రూరల్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్ తెలిపారు. సెక్సువల్ అప్లికేషన్లకు హిజ్రాలు, యువకులు, విద్యార్థులు దూరంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని సిఐ సూచించారు.

# పూచికత్తు లేకుండా 10 కోట్ల వరకు రుణాలు




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** బడుగు బలహీన వర్గాలకు చెందిన ఒత్సాహికులను పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజ్ పథకం ద్వారా లక్ష రూపాయల నుండి ఐదు కోట్ల వరకు ఎటువంటి పూచికత్తు లేకుండా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ పథకాన్ని తీసుకువచ్చినట్లు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ తెలిపారు. సోమవారం పెద్దపెల్లి పట్టణంలోని రంగంపల్లి లో గల ఎం కె ఆర్ బ్యాంకెట్ హాల్లో నిర్వహించిన సిజిటిఎంఎస్‌ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకంను సద్వినియోగం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. లాభసాటి యూనిట్ ను నెలకొల్పుకొని పదిమందికి ఉపాధి కల్పించేందుకు ఉపయోగపడే ఈ పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఎజిఎం మూర్తి, డిప్యూటీ డైరెక్టర్ దశరథ్, ఇండస్ట్రియల్ ఏ డి కీర్తి కాంత్, ఎం ఎస్ ఎం ఈ ఎన్జీవో మస్తాన్ ఖాన్, ఎల్ డి ఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, హెచ్డిఎఫ్సి, ఎస్బిఐ ,బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, పలు బ్యాంకులకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు ఇంచార్జి తహసీల్దార్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎలక్ట్రోరల్ రోల్ తయారీ, ఫాం 6, 6ఏ, 7,8 లపై, ఇంటింటి సర్వేలో బూత్ స్థాయి అధికారులు నిర్వహించాల్సిన పాత్రపై శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బిఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, తదితరులున్నారు.

# మాద జయలక్ష్మి చూపు సజీవం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో మాద జయలక్ష్మి (72) గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. కుమారుడైన మాద రాజ్‌కుమార్‌కు మచ్చగిరి నరహరి జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నేత్రదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించడంతో వరంగల్ ఎల్‌విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్రసేకరణ చేసి హైదరాబాద్ ఎల్‌విపి ఐ బ్యాంకుకు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు మాద రాజ్ కుమార్ స్వప్నలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ బీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళిలను అభినందించారు.

# మందకృష్ణ జన్మదినం సందర్భంగా మహిళల రక్తదానం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ 60 వ జన్మదినం సందర్భంగా కరీంనగర్‌లో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మహిళ విభాగం ఎంఎంఎస్ జిల్లా కన్వీనర్ దండు వరలక్ష్మి , కరీంనగర్ మహిళా విభాగం ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ బద్దుల వాణిలు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తలసేమియా, చిన్నపిల్లల గర్భిణీ స్త్రీల కోసం రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు కోరారు. జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, జిల్లా ఇంచార్జి మంద రాజు, కో ఇంచార్జి కొమ్ము శేఖర్, అధికార ప్రతినిధి దండు రాజయ్య, బుద్దుల జోషి, మెగా బ్లడ్ డోనర్ గాలిపెల్లి కుమార్‌లు పాల్గొని రక్తదానం చేసిన మహిళలను అభినందించారు.

# కల్తీ తిను బండారాలు విక్రయిస్తున్న రాయల్ బేక్స్‌పై చర్యలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** పట్టణంలోని వీణవంక రోడ్డులో గల రాయల్ బేక్స్‌లో తినుబండారాలపై ఎలాంటి తయారీ, ఎక్స్‌పైరీ తేదీలు లేని తినుబండారాలను విక్రయిస్తున్న బేకరీపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణానికి రోజూ వేలాది మంది విద్యార్థులు, వివిధ రకాల ప్రజలు పనుల నిమిత్తం వస్తూ ఉంటారని, స్నాక్స్ రూపకంగా ఆకలి తీర్చుకునేందుకు బేకరీకి వెళ్తే తినుబండారాలపై ఎలాంటి తయారు చేసిన తేదీ, ఎక్స్‌పైర్ అయ్యే తేదీలు లేకుండా విక్రయిస్తున్నారని తెలిపారు. వెంటనే మున్సిపల్ కమిషనర్, స్థానిక తహసీల్దార్, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ స్పందించి తనిఖీలు నిర్వహించి నాణ్యత లేని తినుబండారాలు అమ్మే బేకరీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**ప్రజాపక్షం/ముత్తారం :** జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) ట్రేడ్ యూనియన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేస్తున్న నిర్ణయానికి వ్యతిరేకిస్తూ కలిసికట్టుగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలన్నారు.1996 చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని, కార్మిక సంఘాల నాయకులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ వేయాలని,ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని,వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను కార్మిక సంక్షేమం కోసం వినియోగించాలని, అన్ని రంగాల కార్మిక సోదరులు సమ్మెలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొలాని కుమారస్వామి,రామిండ్ల శ్రీశైలం, నీరటి రమాకాంత్, కండె శివమణి,తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం లోని బూత్ లెవెల్ ఆఫీసర్లుకు ఈరోజు ఉదయం పది గంటల ముప్పై నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ క్రింది విధంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లుకు పకడ్బందీగా ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ జాబితాను తయారు చేయాలని వేములవాడ రూరల్ తహసిల్దార్ అబూ బాకర్ పేర్కొన్నారు. సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ సమావేశం మందిరంలో వేములవాడ గ్రామీణ మండలంలోని 24 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లు సూపర్వైజర్లకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు సెషన్ల శిక్షణలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్ల నియామకం, వారి విధులు, అంతేకాకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం తీసుకువచ్చిన కొత్త విధానాలపై మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో పి. పి .టి .ల ఆధారంగా పూర్తిస్థాయి శిక్షణ అందజేశారు. ఓటర్ల వద్దకు వెళ్ళినప్పుడు కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, అదేవిధంగా మరణించిన వారి పేర్ల తొలగింపు తో పాటు అడ్రస్ మార్పులు పేర్లలో దొర్లిన తప్పిదాల సవరణల కోసం బి. ఎల్. వో. లు నింపవలసిన ఫారాలపై శిక్షణ అందజేసినట్లు రూరల్ తహసిల్దార్ అబూబకర్ తెలిపారు. అదేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన కొత్త విధానం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్ళినప్పుడు వారు ఎదుర్కొనే వివిధ సందర్భాలను ఉదాహరణలతో వివరించి రోల్ ప్లే నాటకీకరణ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం నేర్చుకున్న అంశాలపై ఆన్లైన్ పరీక్ష ద్వారా బి. ఎల్. ఓ. లకు అసెస్మెంట్ కూడా నిర్వహించినట్లు మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ తెలిపారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో విడతల వారీగా పూర్తిస్థాయి శిక్షణ తరగతులు కొనసాగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లీలారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలు, రమేష్ తో పాటు బిఎల్వోలు సూపర్వైజర్లు హాజరయ్యారు.

## ఉన్నత చదువుల కోసం ఏంఎల్ఏ సంజయ్ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రాఘవపేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కుంచపు గాయత్రి ఉన్నత చదువుల కోసం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఉదారత భావంతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుంచపు గాయత్రి హైదరాబాదులోని కోటి ఉమెన్స్ కళాశాలలో సీటు సాధించగా హాస్టల్ ఫీజు కు కావాల్సిన పదిహేను వేల రూపాయలను అందించి అండగా నిలిచారు. భవిష్యత్తులో ఏ సహాయం కావాలన్నా అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. కాగా స్థానిక నాయకులు సోమవారం గాయత్రి కుటుంబానికి హార్దిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి గాయత్రి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు బైరి రవికుమార్ యాదవ్, అమీనుద్దీన్, దేశెట్టి నగేష్ తదితరులు ఉన్నారు.

## రెండు గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం

**ప్రజాపక్షం / మల్లాపూర్:** బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆదేశానుసారం మండలంలోని వేంపల్లి వెంకట్రావుపేట గ్రామాలకు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ సోమవారం తెలిపారు. వెంకట్రావుపేట గ్రామ శాఖ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు ఆరే పెద్దిరెడ్డిని, వేంపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా యువ నాయకుడు కల్లెడ గంగాధర్ లను నియమించి ఉత్తర్వులను అందజేశారు. పార్టీ పటిష్టతకు కష్టపడి పని చేయాలని, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని సందర్భంగా మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య, న్యామతాబాద్ రాజు, శ్రీనివాస్ నాయక్, మచ్చర్ల శ్రీనివాస్ రెడ్డి, బిట్టు నరేష్, కొమ్ముల జీవన్ రెడ్డి, శరత్ గౌడ్,గంగారెడ్డి ,సతీష్, వేల్పుల శేఖర్, తదితరులున్నారు.

## దండోరా ఉద్యమం చరిత్రాత్మకమైనది




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్ మాట్లాడుతూ అణగారిన కులాల ఉద్యమ రథసారథి మంద కృష్ణ మాదిగ తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టిందని మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించిందని, రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని బి.ఆర్.అంబెడ్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమని, సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనదని, మాదిగ ఉపకులాల్లో ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవానికి నాంది పలికింది. మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి అణచివేతకు గురైన కులాల్లో పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీమా సంతోష్, మండల కాంగ్రెస్ నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి, గంగారెడ్డి, చెవులమద్ది హన్మండ్లు, సత్యం, కలకోట సత్యం,సంతోష్, రాజయ్య, మధు, రాజలింగు పాల్గొన్నారు.

## రాజన్నకు కోటి తొంబై తొమ్మిది లక్షలు ఆదాయం



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రాజన్న ఆలయ 25 రోజుల నుండి ఆదాయం ఒక కోటి, తొంబై తొమ్మిది లక్షల, ఎనబై నాలుగు వేల, తొమ్మిది వందల అరవై రూపాయలు. మిశ్రమ బంగారం ఒక వంద ఎనభై ఎనిమిది గ్రాములు, వెండి పద్నాలుగు కిలోల మూడు గ్రాములు హుండీ లెక్కింపు నందు ఆలయానికి సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి రాధా బాయి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితివారు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో సోమవారం పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఇందరాపు రామన్న ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా సోమవారం ఆయనను ఈశ్వర్ పరామర్శించారు. ధర్మపురి మున్నూరు కాపు సీనియన్ నాయకులు బండి మురళి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పట్టణానికి చెందిన అల్లకొండ శ్రీవాణి ఇటీవల చనిపోగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి తల్లిని కోల్పోయిన పిల్లలను ఓదార్చి రూ.లు 10వేలు ఆర్థిక సహాయాన్ని ఈశ్వర్ అందించారు. అదే విధంగా పట్టణానికి అయ్యోరి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంట నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఆకుల రాజేష్, సంగి శేఖర్, వేణుగోపాల్, చీర్నేని నర్సయ్య, ఆసిఫ్, లక్ష్మ ణ్, యూనుస్, రంజిత్, ఎల్లాగౌడ్, కార్తీక్, అశోక్, విజయ్ తదితరులు ఉన్నారు.

## కారు ఢీకొని వ్యక్తికి గాయాలు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** కారుఢీకొని వ్యక్తికి గాయాలపాలైన ఘటన గొల్లపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్‌కు చెందిన నల్లనాగులరాజు ఎలక్ట్రికల్ బండిపై తిమ్మాపూర్ నుండి గొల్లపల్లికి వెలుతుండగా అదే సమయంలో సిరిసిల్లా వైపు నుండి వస్తున్న షిఫ్టు డిజైర్‌కారు మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామానికి చెందిన వ్యక్తి అజాగ్రత్తగా కారు నడిపి ఎలక్ట్రికల్ బండిని డీకొనడమే కాకుండా వ్యక్తికి గాయాలయ్యాయని ఎల్లారెడ్డిపేట పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయగా క్యాదం శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లుగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి మీడియాతో తెలిపారు.

## ఎవరు నకిలీలు..!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మట్టిని కొడుతు జీవనం సాగిస్తున్న వ్యక్తి దగ్గర ఇద్దరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తమ వద్ద నలభై వేల రూపాయలు డిమాండ్ చేశారని ఎల్లారెడ్డిపేట ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు.రెవిన్యూ అధికారులకు కూడా కొంత ఇవ్వాలని చెప్పి అదేపనిగా సదరు విలేకరులపై చర్యలు తీసుకోవాలని మీడియాతో తన గోడును వెళ్ళగక్కాడు.నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని భాధితుడు రాజన్నపేట వాసి గొల్లసురెందర్ ఆరోపణలు చేశారు.నీకు పర్మిషన్ లేదని చెప్పి కొంత నగదు తీసుకుని మళ్ళి డబ్బులు అడిగి వేధిస్తే తహసీల్దార్‌కు,పోలీసులకు పిర్యాదు చేస్తానని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పనులు చేయడం వలన నిజాయితిగా పనిచేస్తున్న కొంతమంది విలేకరులకు చెడ్డ పేరు రాకూడదని ఇలాంటి తలవంపుల పని చేయకుండా క్లబ్‌కు పిర్యాదు అయ్యానని భాధితుడు పేర్కొన్నాడు.

## ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం ఆధ్వర్యంలో ఆవిర్భవ దినోత్సవంతో పాటు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజా ప్రతినిధలను, పార్టీ నేతలను కలుపుకొని అన్ని గ్రామాల్లో జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, బిజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బొడ మల్లేశం, ప్రజా ప్రతినిధులకు, పార్టీల నేతలకు, ప్రజా సంఘాల నాయకులకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, మాజీ సుతారి సంఘం అధ్యక్షులు దేవయ్య, మండల నాయకులు నరేష్, దేవ రాజు,రాజం, గంగారాం, దేవయ్య, గంగరాజు, బాబు, జలేందర్, చిన్న రాజం, రాజం, రాములు, శంకర్, నాంపల్లి, కృష్ణ, శంకర్, అశోక్, సంజీవ్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడెమొక్కులు చెల్లించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎన్ .రాజేందర్, గొట్టం గిరి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీర్ల పండుగ వేడుకలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంతో పాటు కేంద్రంలో పీరీల పండగ ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో పీర్లను గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు దట్టీలు, పూలు, మలేజ, సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు